జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 21 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

# మునగనూరులో ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం

అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) ఏఆర్ కానిస్టేబుల్ తన సర్వీస్ పిస్టల్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్ కు చెందిన సి ఎస్ డబ్ల్యూ కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్

3లో..






# గాంధీ పేరు తొలగింపుపై ... కాంగ్రెస్ నాయకులు నిరసన



మొయినాబాద్ :డిసెంబర్ 21(ప్రజా జ్యోతి) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గాంధీ మహాత్ముడు అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో ఆయన దర్శనమిస్తారని అన్నారు. గతంలో ప్రతి పల్లెల్లో గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ప్రతిష్ఠించి

వివరాలు 4లో..



## బిఆర్ఎస్ నాయకుల చేస్తున్న... అక్రమాలను బయటికి తీస్తాం

వివరాలు6లో..

## రాష్ట్రపతిని కలిసిన ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

చేవెళ్ల డిసెంబర్ 21(ప్రజా జ్యోతి): బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆతిథ్యం ఎట్ హోమ్ లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రులు అధికారులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో స్థానిక పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించినటివంటి అంబేద్కర్ భవనంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి తన సొంత ఖర్చులతో అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను (ఆట వస్తువులను) పంపిణి చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని

వివరాలు 4లో..

# బాలచెలిమి జాతీయ కథల పోటీ-2025

### -వైభవంగా విజేతలకు బహుమతుల ప్రదానం

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)** : సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి సంకలనాలు ఎంతగానో తోడ్పడతాయని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ రియాజ్ అన్నారు. బాలచెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల-2025 కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్ లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డా.రియాజ్ హాజరై మాట్లాడుతూ బాలచెలిమి పత్రిక తెలుగుతో పాటుగా వివిధి భాషలలోకి అనువాదం చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. దేశ వ్యాప్తంగా బాల సాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఘనంగా సత్కరించారు. నిపుణులైన జ్యూరీ సభ్యుల బృందం పోటీలో వచ్చిన కథలను సమగ్రంగా పరిశీలించి, మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి మొత్తం 36 మంది విజేతలను ఎంపిక చేశారు. బహుమతుల కారక్రమ ప్రారంభోత్సవానికి గరిపల్లి అశోక్ ఆహ్వానించగా, మణికొండ వేదకుమార్ సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ కార్యదర్శి డా.రావి శారధ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటైతేనే పిల్లలు ఎదుగు తారన్నారు. డా.రఘు మాట్లాడుతూ బాల చెలిమి ద్వారా వేదకుమార్ బాలసాహిత్య విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ హెచ్.ఎం.కొమ్మ వరవు కృష్ణమ, తడకపాల్ గ్రంథాలయ నిర్వాహకులు



ప్రవీణ్ శర్మ, పైడిమర్రి గిరిజ, కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితా దేవి, అమ్మిన శ్రీనివాస రాజు, అమరవాది నీరజ, పుప్పాల కృష్ణ మూర్తి, భీంపల్లి శ్రీకాంత్, గిరిజ, వడ్డేపల్లి వెంకటేష్, హస్మతుల్లా, బైతి దుర్గయ్య, రాజమౌళి, బాల చెలిమి కన్వీనర్ గరిపల్లె అశోక్, కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ పాల్గొన్నారు.

# సాయి మోడల్ హై స్కూల్ స్పోర్ట్స్ డే అట్టహాసం

**-విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి జీఆర్ కిరణ్**
**-క్రీడలే బంగారు భవిష్యత్తుకు బాటలు పాఠశాల ప్రిన్సిపల్ విజయ రెడ్డి**
**-క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత**







**బోయినపల్లి, డిసెంబర్ 22.(ప్రజా జ్యోతి):**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అంతర్జాతీయ మాజీ వాలీబాల్ క్రీడాకారుడు జిఆర్ కిరణ్ అన్నారు.బోయినపల్లి లోని మానసిక వికలాంగుల క్రీడా జ్యోతి మైదానం లో సాయి మోడల్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ మాజీ వాలీబాల్ క్రీడాకారుడు జీఆర్ కిరణ్, గౌరవ అతిథిగా మాజీ అంతర్జాతీయ బేస్‌బాల్ క్రీడాకారుడు అరవింద్ హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌పాస్ట్‌తో అతిథులు క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జీఆర్ కిరణ్ మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని, శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. క్రీడల ద్వారా పేరు, ప్రఖ్యాతులు, సమాజంలో గౌరవం లభిస్తాయని, క్రమశిక్షణతో కూడిన జీవనానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.గెలుపు%-%ఓటములు సహజమని, గెలుపును ఆస్వాదిస్తూ ఓటమిని స్వీకరించి మళ్లీ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అనురాగ్ రెడ్డి, పాఠశాల సెక్రటరీ , కరస్పాండెంట్ విజయా రెడ్డి, ట్రెజరర్ సునైనా రెడ్డి, పీఈటీలు రాజ్ కుమార్ యాదవ్, మనోజ్, కె. జగన్నాధ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

### - అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అంజయ్య, ధనరాజ్

**యాచారం, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**: మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంజయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్ యాదయ్య, కే సరిత, ప్రధాన కార్యదర్శిగా ఏ ధనరాజ్, కోశాధికారిగా సంజయ్ కుమార్, విఓటిటి కన్వీనర్ గా కె రమేష్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ తొట్ట యాదయ్య, కార్యదర్శులుగా కే కిషన్, కే జగదీష్ ఇతరులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారంతా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రధానంగా సమస్యల్ని గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న ఆ పరిష్కృత సమస్యల్ని పరిష్కరించేందుకు సంఘటితమై పనిచేస్తామని చెప్పారు. సమస్యలను పరిష్కరించే దిశగా టీఎస్ యుటిఎఫ్ నిరంతరం ముందుంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ప్రధాన భూమికను పోషిస్తుందని వారంతా చెప్పారు. కార్యక్రమంలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులంతా పాల్గొన్నారు.



## హైదర్షాకోట్ లోని ఎస్ ఎం పి ఇంటర్నేషనల్ స్కూల్ ల రోబోటిక్స్ ఎక్స్‌పో

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**ఈ ఎక్స్‌పోను పాఠశాల ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. చిన్న వయసు నుంచే సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకొని,సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు వెతకాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు తమ ప్రాజెక్టులను సందర్శకులకు స్వయంగా వివరించడం ద్వారా తమ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.5వ తరగతి విద్యార్థులు జయసూర్య మరియు నమన్ శర్మ తమ రోబో లైట్ 2.0 మోడల్‌ను ప్రదర్శిస్తూ, రోబోటిక్స్, ఆటోమేషన్ యొక్క ప్రాథమిక అంశాలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. 8వ తరగతి విద్యార్థులు అమతుల్ హసీబ్ మరియు అఫ్షీన్ తమ గెస్ట్ కౌంటర్ ప్రాజెక్టును వివరించారు.ఈ ప్రాజెక్ట్ మాల్స్ మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో సందర్శకుల సంఖ్యను లెక్కించే స్మార్ట్ సిస్టమ్‌గా రూపొందించబడింది అని చెప్పారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ జేసుదాస్ తో పాటు డైరెక్టర్లు శ్వేత రెడ్డి , దివ్య రెడ్డి,భవ్య రెడ్డి, వంశీ ప్రియ హాజరయ్యారు. వారు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ,భవిష్యత్తులో కొత్త సాంకేతికతలను మరింతగా అన్వేషించాలని ప్రోత్సహించారు.

## 38వ బుక్ ఫెయిర్‌ను సందర్శించిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్: పుస్తకాల ఆవశ్యకతపై ఉద్ఘాటన






**శేరిలింగంపల్లి,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ (పబ్లికేషన్ డివిజన్) ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ (పిడిజి) భూపేంద్ర కైంతోలా ఈరోజు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ నేషనల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా కైంతోలా పబ్లికేషన్స్ డివిజన్ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. ఇతర స్టార్స్ వివిధ పుస్తకాలను ఆయన ఆసక్తిగా తిలకించారు.అనంతరం పుస్తక ప్రియులు, విద్యార్థులు,ఇతర స్టాల్ నిర్వాహకులతో ముచ్చటించి,ఈ ఏడాది పుస్తక ప్రదర్శనపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కైంతోలా మాట్లాడుతూ...పుస్తక ప్రదర్శనకు వచ్చిన సందర్శకుల ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ముద్రిత పుస్తకాలకు ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గలేదనడానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు.ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఈ 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ డిసెంబర్ 29, 2025 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది.పుస్తక ప్రియులందరూ పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్‌ను సందర్శించి తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

## ప్రగతి నగర్‌లో వైఎస్ జగన్ 53వ జన్మదినోత్సవం నేతల చేతులమీదుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు, కేక్ కటింగ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)**నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన మహోత్సవం సందర్భంగా ప్రగతి నగర్ వైఎస్ఆర్ విగ్రహమునందు రామకృష్ణారెడ్డి (ఆర్ కే), ఏవీ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఆరే శ్యామల రెడ్డి , కారుమూరి వెంకట్ రెడ్డి , విజయ శేఖర్ రెడ్డి అతిథులుగా పాల్గొని వైఎస్ఆర్ విగ్రహముకు పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మునగనూరులో ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** ఏఆర్ కానిస్టేబుల్ తన సర్వీస్ పిస్టల్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్ కు చెందిన సి ఎస్ డబ్ల్యూ కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ముత్యాల పాయటి కృష్ణ చైతన్య హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునగనూరు సాయి సూర్య నగర్ రోడ్ నెంబర్ 3 లో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 6:30 గంటల సమయంలో తన నివాసంలో సర్వీస్ పిస్టల్ తో కాల్చుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.వెంటనే అతడిని కామినేని ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఆత్మహత్యయత్నానికి గల కారణాలు ఇంకా తెలియలేదు.ఆర్థికంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడా?అనే కోణంలో పోలీసులు అనుమానిస్తూ ఆత్మహత్య కు గల ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకునేందుకు దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## మహారుద్ర సహిత సహస్ర చండి మహా యాగం కరపత్రిక ఆవిష్కరణ



**అబ్దుల్లా పూర్ మెట్టు డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** లోక కళ్యాణార్థం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని లక్ష్యంతో శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో నాగార్జున సాగర్ జాతీయ రహదారి రాగన్నగూడ మెయిన్ రోడ్డు ప్రక్కన 8 ఎకరాల స్థలంలో నిర్వహించ తలపెట్టిన మహా రుద్ర సహిత సహస్ర చండి మహాయాగం కార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ యాగ స్థలంలో యంజాల శ్రీనివాస్ శర్మ చేతుల ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ యాగం జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు ఏ కొత్తర అభివృద్ధిగా పంచాహానిక దీక్ష విధానంతో కొనసాగనుంది.నిత్యం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చంటి అనుష్టానములు రుద్ర పారాయణలో కళ్యాణములు విశేష వాహన సేవలు పలు సాంప్రదాయ కార్యక్రమాలు నిరంతరం పుష్పగిరి శంకరాచార్య స్వామి పర్యవేక్షణలో కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లచ్చిరెడ్డి,రవీందర్ రెడ్డి,సామ సంజీవరెడ్డి,కొత్త కురుమ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి,కోషికే ఐలయ్య,కుంట గోపాల్,మరి మహేందర్ రెడ్డి,దోసాడా జంగారెడ్డి,పన్నాల సురేందర్ రెడ్డి,గుత్తా మహేందర్ రెడ్డి,బచ్చి గళ్ళ రమేష్,తుల్లా నరసింహ గౌడ్, చెరుకు రఘునాథ్,మధుసూదన్, జయేందర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని కలిసిన ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి

**చేవెళ్ల డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):** బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆతిథ్యం ఎట్ హోమ్ లో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రులు అధికారులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో స్థానిక పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించినటివంటి అంబేద్కర్ భవనంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి తన సొంత ఖర్చులతో అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను (ఆట వస్తువులను) పంపిణి చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు.నిరంతరం శ్రమిస్తే విజయం ఉందని తెలిపారు. ఇవి శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంచడమే కాకుండా, జట్టుగా పనిచేయడం క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,ఓటమిని అంగీకరించి గెలుపు కోసం ప్రయత్నించే తత్వాన్ని నేర్పుతాయని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేందుకు నా వంతు సహకారంగా స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.అంబేద్కర్ భవనం అభివృద్ధిలో భాగంగా కమిటి సభ్యులకు ఇచ్చిన మాటప్రకారం తన సొంత ఖర్చులతో ప్రహరీ గోడ, బాత్ రూమ్ మరియు పలు అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.గోపినగర్, నెహ్రూనగర్, పరిసర ప్రాంత పెద ప్రజలను దృష్టిలో పెట్టుకుని శుభాకార్యలు,తదితర కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా ఎమ్మెల్యే సహకారంతో మల్టీ పర్పస్ కమిటి హాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్థానికవాసులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్,విష్ణు వర్ధన్ రెడ్డి, గఫుర్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ,సలహాదారులు నరసింహ, ముసలయ్య,ట్రెజరర్ సందీప్,జాయింట్ సెక్రటరీ పి ప్రవీణ్,వెంకటేష్, దస్తగిర్, సైదులు యాదవ్, ఆనంద్,ఏజాజ్,యేసు,గండయ్య,సాయినాథ్, సందీప్,రాములు, తుకారామ్, దేవప్రసాద్, మహిళలు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో రోడ్డు విస్తరణకు వినతి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ వారు కెపిహెచ్బి నుండి గాజుల రామారం వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కొరకు మరియు శ్రీ వేణి ఎంక్లేవ్ నుండి మెట్కన్ గూడా మీదుగా సూరారం వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ కొరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ రెండు రోడ్లలో ప్రతి రోజు వేలాదిమంది సుమారు 20 డివిజన్ల ప్రజలు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారని. ఈ రోడ్లు ఇరుకుగా ఉండటం వల్ల నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని అందుచేత ఈ రోడ్లను విస్తరణ చేయాలని కాలనీ వాసులు శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ సమస్యను ఇంచార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రోడ్ల విస్తరణ పనులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని కాలనీ వాసులకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోడీ ఎలగెన్స్, సుప్రియ ప్రైడ్, మోడీ స్ప్లెండర్, కోలన్ ఎస్టేట్స్, దేవ భూమి నగర్,



మోక్షిత్ వన్ %ఐ%టూ కాలనీ ,సంస్కృతి ఎంక్లేవ్, శ్రీ వేణి ఎంక్లేవ్, మెట్కన్గూడ, మరియు వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ వారు, సభ్యులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకం లో జాతిపిత మహాత్మా గాంధీ పేరుని తొలగించడం యావత్ భారతజాతినే అవమానపరచడం అని ఉద్ఘాటించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం నరేంద్ర మోడీ, అమిత్ షా రాజకీయ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని పేర్కొంటూ, పథకం ఫిబ్రవరి 2, 2006 అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ , ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి హామీ కోసం ఏర్పాటు చేశారని దీని ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం, సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించడం దీనికి జాతిపిత మహాత్ముని పేరు పెట్టడం జరిగింది. కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించి పేదల ఉపాధిని తూట్లు పొడిచేందుకు సన్నద్ధం అవుతుందని ఇది వారి కుటిల రాజకీయ నిదర్శనమని. భారతదేశంలో మహాత్మా గాంధీ పేరుని వారి చరిత్రని తొలగించాలని చేస్తున్న బిజెపి ప్రయత్నం ఎప్పటికీ సఫలీకృతం కాదని, భారతదేశం ఉన్నంతకాలం మహాత్ముని పేరు,ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి దేశ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపుపై అజిత్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు నిరసన





**మొయినాబాద్ :డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గాంధీ మహాత్ముడు అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో ఆయన దర్శనమిస్తారని అన్నారు. గతంలో ప్రతి పల్లెల్లో గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఆరాధించేవారని గుర్తుచేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసి స్వాతంత్రం కోసం పోరాడిన మహానాయకుల్లో గాంధీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఉపాధి హామీ పథకం ఆవిర్భావాన్ని వివరిస్తూ, సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉపాధి కోసం వలస వెళ్తున్న ప్రజలను చూసి చలించి, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో చర్చించి ఈ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరిట రాజకీయాలు చేయడాన్ని పరిపాటిగా మార్చిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు 24 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సి ఉండగా, కొత్త ఉద్యోగాల మాట దేవుడెరుగు, ఉన్న ఉద్యోగాలు కూడా కోల్పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. దూరదృష్టిగల నాయకుడిగా జవహర్లాల్ నెహ్రూను కొనియాడుతూ, దేవుడు అందరికీ సమానమని, దేవుళ్ల పేరిట మతాల మధ్య చిచ్చు పెట్టడం తగదని సూచించారు. పదేళ్లకు పైగా పాలన సాగించిన



ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చెప్పుకోదగిన విజయాలు ఏమీ చూపలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ వంశీచందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ కాలనీ ఫేజ్ 2 అధ్యక్షుడిగా చెన్నోజు సింహాద్రి చారి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ పరిధిలోని సిఎస్ఆర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 2 అధ్యక్షుడిగా చెన్నోజు సింహాద్రి చారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చెన్నోజు సింహాద్రి చారి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కొండూరి లింగస్వామి గౌడ్, కోశాధికారి కట్టకూరి రవి గౌడ్, గౌరవాధ్యక్షుడు పంజాల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గొర్ల మహేష్ యాదవ్, కార్యనిర్వహణ కార్యదర్శి మందుల శంకరయ్య, గౌరవ సలహాదారులు బాడిషా పకీరయ్య, బొబ్బిళ్ళ రవికుమార్ లతో కలసి స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ కాలనీలో పెండింగులో ఉన్న సీసీ రోడ్లు, కృష్ణా వాటర్, సీసీ కెమెరాల ఏర్పాటు కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ కొప్పుల నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సిఎస్ఆర్ కాలనీ ఫేస్ 2 ను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పేస్ 2 కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాకు అండగా నిలిచిన కనకమామిడి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా

**- గ్రామాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతా**

**- నేను ఇచ్చిన హామీలు అన్నీ కచ్చితంగా నెరవేరుస్తా**

**- మంగళవారం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ ప్రజలు విచ్చేసి ఆశీర్వదించాలని**

**- కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి**



**మొయినాబాద్: డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**నాకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు, కనకమామిడి గ్రామ ప్రజలకు సర్పంచ్ గా గెలుపు కోసం కృషి చేసిన గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు, గ్రామ పెద్దలు, యువత వారందరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఎన్నికల ముందు ప్రచారంలో గ్రామానికి నేను ఇచ్చిన హామీలు అన్నిటిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు, ఈనెల 23 న మంగళవారం సర్పంచుల ప్రమాణ స్వీకారం తరువాత కనుకమామిడి గ్రామ అభివృద్ధిపై దృష్టి పెడతానని గ్రామ అభివృద్ధి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి అన్నారు,

# తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలన శ్రీరామరక్ష

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి**



**మొయినాబాద్ డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలన శ్రీరామరక్ష మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులుగా వార్డు సభ్యులుగా గెలుపొందిన ఎర్ర జైపాల్ ఉపసర్పంచ్గా ఎన్నికైనారు. బీఆర్ఎస్ వార్డు సభ్యులుగా జీనుకుంట రాజు, ముంజగల్ల శశీధర్, ముంజగల్ల వనజ విజయ్ కుమార్ జీనుకుంట రోజా మహేందర్లను ఆదివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధికార పార్టీ అభ్యర్థులకు దీటుగా గట్టి పోటీ ఇచ్చారని తెలిపారు. మండలంలో అధికార పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు. ఇంకా నాలుగు స్థానాలు గెలవాల్సి ఉండగా బీఆర్ఎస్ నుంచే అభ్యర్థులు ఎక్కువ మంది పోటీ చేయడంతో ఇతర పార్టీలకు అవకాశం ఇచ్చిన వాళ్లం అయ్యామని చెప్పారు. ప్రజల్లో బీఆర్ఎస్ సానుకూలంగా ఉందని, ప్రభుత్వంపై ప్రజలు కోపంతో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎక్కువ స్థానాలను గెలుచుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ఓడిన వారు కూడ అధైర్య పడకుండ ధైర్యంగా ప్రజల మధ్యలో ఉంటూ మంచి రోజుల కోసం ఎదిరిచూడాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పి జగన్మోహన్రెడ్డి, సీనియర్ నాయకులు జయవంత్, పరమేష్, సత్తిరెడ్డి, ఎర్ర సురేష్, రాంచందర్, బంటు విష్ణు, కె వెంకటేష్, నవీన్ కుమార్, ఎర్ర శ్రీకాంత్, టీ మహేందర్, నర్సింహ్మా, సదాశివ, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# విజవంతంగా రక్తదాన, మెగా వైద్య శిబిరం

**- ముఖ్య అతిధిగిగా పాల్గోని ప్రారంభించిన కోట నీలిమ**

**అమీర్ పేట్,డిసెంబర్21(ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్ అభయ భంజారా మెంబర్, కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఆర్ నగర్ ఉమేష్ చంద్ర విగ్రహం సమీపంలో రక్తదాన శిబిరం మరియు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోటానీలిమ ముఖ్య అతిథిగా పాల్గోని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో పలువురు పేషెంట్లకు వైద్య పరీక్షల నిర్వహించారు. అవసరమైన వారికి టెక్నీషియన్స్ ఈసీజీ ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ అవసరమైన వారికి ఉపయోగపడేలా ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించడం సేవ కార్యక్రమాలలో సంతోషదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్, నెఫ్రాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ రామన్, ఆర్థోపెడిక్ డాక్టర్ వంశీ నిమ్మగడ్డ, పీడియాట్రిక్ డాక్టర్ ముషారఫ్, డెంటల్ డాక్టర్ హరిదేవరాయ చౌదరి ప్రొఫెసర్, ఐ స్పెషాలిటీ డాక్టర్ సాయికుమార్ నాగేందర్, గైనకాలజీ డాక్టర్ వసుంధర డాక్టర్ స్వర్ణ పాల్గోని వైద్యసేవలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావనీర్ బుక్ లెట్ ఆవిష్కరణ

**- పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం ఫేజ్ ఫోర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావనీర్ బుక్ లెట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్, మేడ్చల్ రూరల్ ప్రబారి సామ రంగారెడ్డి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి , స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కాలనీ వాసుల ఐక్యతతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాలనీల సందర్శన సమస్యలన్నీ పరిష్కరిస్తామన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు రంగా రెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో కొంతమేర రోడ్డు నిర్మాణం చేపట్టాలని, సంక్షేమ సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి కృషి చేయాలని, కొంతమేర భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు ఎంవై రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మీ ప్రధాన కార్యదర్శి ఆదిత్య, ట్రెజరర్ కోటేశ్వరరావు, అడ్వైసర్లు రాములు, జలంధర్ రెడ్డి, రాజు, ప్రభు, బాలస్వామి, బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు గిరి, లీగల్ అడ్వైజర్ భాస్కర్, జాయింట్ సెక్రటరీ



నరసింహారెడ్డి, నవీన్, శ్యాంసుందర్ రెడ్డి, జాయింట్ ట్రెజరర్ సందీప్, ఆర్గనైజ్ సెక్రటరీ సంజీవరెడ్డి, వెంకటేశ్వర రాజ్, మొహమ్మద్ గౌస్, కల్చరల్ సెక్రటరీ శ్రీదేవి, రామ్మూర్తి, శకుంతల, విశ్వకాంత్, సురేష్, సాయిరాం, కన్వీనర్ హరికృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యురాలు అనిత ప్రభాకర్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని వార్డు నం.3, మడ్‌ఫోర్ట్, డా. బి.ఆర్. అంబేద్కర్ నగర్‌లో గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నరేష్ గురు స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనిత ప్రభాకర్ మాజీ బోర్డు సభ్యురాలుతో కలిసి పాల్గొని, అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో కొలువై ఉన్న అమ్మవారికి, అయ్యప్ప స్వామి వారికి మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని ఆలయ కమిటీని అభినందించారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెస్లీ సెంటైనరీ చర్చ్‌లో క్రిస్మస్ ట్రీ వేడుకలు ఘనంగా

**- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని వెస్లీ టీచర్స్ కాలనీలో ఉన్న వెస్లీ సెంటైనరీ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ ట్రీ సెలబ్రేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పాస్టర్లు, చర్చ్ పెద్దలు, భక్తులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చర్చ్ పెద్దలతో కలిసి బీద కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేదలకు సేవ చేయడమే క్రిస్మస్ వేడుకల అసలైన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు రేవ్. దేవసాయం అయ్యగారు, జనార్ధన్, మోసెస్, శాంసన్ మోసెస్, డానియల్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భారీ మెజార్టీతో గెలుపు నాపై మరింత బాధ్యతను పెంచింది

**నాలుగో వార్డ్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా**

**గోల్లూరు 4వ వార్డు సభ్యులు మంద. లావణ్య మహేష్**

**మహేశ్వరం డిసెంబర్ 22 (ప్రజా కలం)** నాలుగో వార్డ్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని గోల్లూరు 4వ వార్డు సభ్యులు మంద. లావణ్య మహేష్ అన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో గొల్లూర్ గ్రామపంచాయతీలో 57 ఓట్ల అత్యధిక మెజారీటీతో గెలిపించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. భారీ విజయంతో మరింత బాధ్యతను పెంచింది, రాబోయే రోజుల్లో గ్రామంలో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టబోతునాము, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి గ్రామ అభివృదికి తోడ్పడతమని అన్నారు. గ్రామంలో నాలుగో వార్డును ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఇలాంటి ఇబ్బందులు కష్టాలు రాకుండా చూసుకుంటానని మంద మహేష్ అన్నారు.

## పాట్ బస్తీలో ఇంట్లో చోరీ

**10 తులాల బంగారం, రూ.20 వేల నగదు అపహరణ**

**బోయిన్‌పల్లి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):**బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాట్ బస్తీ ప్రాంతంలో ఓ ఇంట్లో చోరీ ఘటన చోటుచేసుకుంది. కుండలు విక్రయించే వ్యాపారి ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు భాగా బంగారం, నగదును అపహరించారు.బాధితుల ఫిర్యాదు మేరకు, కుండల వ్యాపారం చేసే వ్యక్తికి గోదాముకు లోడ్ రావడంతో సుమారు రెండు గంటల పాటు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటి తాళాలు పక్కనే పెట్టి వెళ్లిన విషయాన్ని గమనించిన దుండగులు అదే అదునుగా భావించి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు.ఈ ఘటనలో సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న బోయిన్‌పల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులను గుర్తించే పనిలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## బిఆర్ఎస్ నాయకుల చేస్తున్న...

# అక్రమాలను బయటికి తీస్తాం

- స్థానిక ఎన్నికల్లో అక్రమాలు చేసి గెలిచిన బిఆర్ఎస్
- బిఆర్ఎస్ చేస్తున్న అక్రమాలపై కోర్టును ఆశ్రయిస్తాం
- సబితమ్మ కుల సంఘాలను మోసం చేయలేదా
- విచ్చలవిడిగా ఎన్నికల్లో మద్యం డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టి గెలిచిన బిఆర్ఎస్
-కాకి ఈశ్వర్ గెలవకుండ కుట్రలు చేసిన సబితమ్మ
- కాంగ్రెస్ నాయకులు జోలికి వస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వత్తుల రఘుపతి
- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి ఈశ్వర్
- శివ గంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్



**మహేశ్వరం, డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నో అక్రమాలు కుట్రలు చేసి ప్రజలను మభ్యపెట్టి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవడం జరిగిందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వత్తుల రఘుపతి,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి ఈశ్వర్ శివ గంగ ఆలయ చైర్మన్ అల్లే కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కాకి ఈశ్వర్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహేశ్వరంలో కుల సంఘాలకు సర్టిఫికెట్ ఇచ్చారు. వారికి కుల సంఘాలు కట్టిస్తామని మాటే ఇచ్చిన సబితమ్మ ఎందుకు మాట తప్పారు. సబితమ్మ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంట పడతాం అనిసీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక అలాగే మా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు హయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ తీసుకొస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ కి పోటీ చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజును కక్ష పూర్వకంగా బి ఆర్ ఎస్ నాయకులు అందరూ ఏకమై కాకి ఈశ్వర్ పై కొన్ని తప్పుడు ప్రచారం చేసి గ్రామస్తులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని కాకి ఈశ్వర్ గెలిస్తే బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అక్రమాలు భూ కబ్జాలు ఇంకా ఎన్నెన్నో అక్రమాలు బయటకు వస్తాయని భయంతో కక్ష కట్టి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కాకి ఈశ్వర్ పక్కన పెట్టాలని ఉద్దేశంతో ఇలా చేశారని వారు ఆరోపించారు. కాకి ఈశ్వర్ సర్పంచి అయ్యి ఆమె పక్కన కూర్చోవాల్సి వస్తుందని ఆమె దగ్గర ఉన్న ఏ ఒక్కరు ఎదగడానికి ఉండదు గతంలో నేను కూడా సర్పంచి పోటీ చేస్తే నన్ను కూడా ఇలాగే చేశారని సబితా ఇంద్రారెడ్డి నీవు కాంగ్రెస్ పార్టీలో నుంచి గెలిచి టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదా... మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటే మీకు అంత చులకనగా ఉందా ఇప్పటికైనా తెలుసుకో సబితా ఇంద్రారెడ్డి నువ్వు మా పై చేస్తున్న అరాచకాలు మీ నాయకులు చేస్తున్న అక్రమాలను బయటపెడతాం మీలాగా ఓటర్లకు డబ్బులు పంచి మద్యం పంచి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయించుకుని సర్పంచ్ గెలుచుకుంది ముఖ్యం కాదు మీరు కూడా మీ ఎమ్మెల్యే పదవి కోసం గతంలో కుల సంఘాలకు అలాగే రోడ్డుపై దుకాణాలు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇస్తానని చెప్పి ఎమ్మెల్యేగా గెలిచావు గెలిచిన తర్వాత ఏమైంది ప్లాట్లు ఇవ్వలేదు వాళ్లకేదో పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు. కబ్జా చూపించలేదు ఇప్పటివరకు ఏమైంది మీ బిఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న రాజకీయం ఇది ప్రజలను మోసం చేసి మీరు పదవులు చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు చెప్పిన మాట చేసి చూపిస్తుంది అని సబితా ఇంద్రారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకి ఈశ్వర మాట్లాడుతూ నాపై బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నవీన్ ఓడిపోతాడని తెలిసి వాళ్లు అన్ని సర్వేలు చేయించుకుని సర్వ ప్రకారం కాకి ఈశ్వర్ గెలుస్తాడని తెలుసుకొని కాకి ఈశ్వర్ సర్పంచ్ గా గెలిస్తే మేము చేస్తున్న అక్రమాలు అరాచకాలు బయటికి తీస్తాడని ప్రజలకు రాత్రికి రాత్రి డబ్బులు పంచి మాపై తప్పుడు ప్రచారం చేసి ఓటు వేయించుకున్నారు. కానీ నేను ఓడిపోయినా గ్రామానికి సేవ చేస్తా మేము అధికారంలో ఉన్నాం కాబట్టి గ్రామానికి అభివృద్ధి పనులు తీసుకొస్తాను కానీ టిఆర్ఎస్ నాయకులను ఏ ఒక్కరిని నాపై తప్పుడు సర్వే గానీ తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అవసరమైతే ఎన్నికల అధికారి దగ్గరికి వెళ్లి నాపై తప్పుడు ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులపై కఠినమైన చర్య తీసుకుంటానని కాకి ఈశ్వర్ మీడియా ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూన యాదయ్య,వత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్ ముదిరాజ్,శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్,జావీద్, బంగారు గళ్ళ లాజర్. వార్డు మెంబర్ మక్కాజి. సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి చేయూత నందించిన అమ్మ నాన్న ఫౌండేషన్ :

**కొడంగల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్:** కోడంగల్ మండలము అంగడి రాయచూరు గ్రామానికి చెందిన నీలి రాములు కడు పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న క్రమంలో అనారోగ్యం బారిన పడి మరణించడంతో అంగడి రైచూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు అమ్మానాన్న ఫౌండేషన్ వారికి సమాచా రం చేరవేయడంతో వారందరి సహకారంతో నీలి రాములు కుటుంబానికి క్వింట ాల్ బియ్యం మరియు కిరాణా సామాన్ల తో పాటు రెండు వేల రూపాయలను నీలి రాములు కుటుంబ సభ్యులకు అమ్మ నాన్న ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ సభ్యులు చంద్రు, శ్రీనివాస్, నరహరి, శ్యాం ప్రభాకర్ గౌడ్, వెంకట్, అంజి, అశోక్, చిన్న నర్సింలు తదితరులతో కలిసి నీలి రాములు కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అంగడి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు క్రైస్తవులకు ప్రభుత్వ విందు

### -వెల్లడించిన తాహసిల్దార్ తారా సింగ్

**తాండూరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :-** ఈనెల 25న జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా క్రైస్తవులకు విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22 సోమవారం రోజు తాండూరు పట్టణం మెట్రో పంక్షన్ హాల్ నందు తాండూర్ నియోజకవర్గం లోని క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా సామూహిక విందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఇట్టి విందు కార్యక్రమానికి తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన సర్పంచ్ లక్ష్మి మాధవ రెడ్డికి డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు



**వికారాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 21(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను వికారాబాద్ పట్టణం లోని ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి మాధవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు డాక్టర్ మెతుకు ఆనంద్ శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, ఉప సర్పంచ్ నల్లోల్ల భూమయ్య, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతతో కలిసి క్రికెట్ ఆడి క్రీడల ప్రాధాన్యతను చాటిన డాక్టర్ మెతుకు ఆనంద్

### - వికారాబాద్‌లో హీరాకర్స్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడి సమీపంలో నిర్వహించిన హీరాకర్స్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ (సీజన్-3) కు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్ వేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించిన డాక్టర్ మెతుకు ఆనంద్, యువతతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఉత్సాహం పెంపొందుతాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక స్థితిని బలోపేతం చేసి ఒత్తిడిని తగ్గించడంలో కీలకంగా దోహదపడతాయని అన్నారు. నేటి యువత ఆరోగ్యవంతంగా ఉండాలంటే క్రీడలు జీవితంలో భాగంగా మారాలని సూచించారు. మంచి జీవనశైలి, జీవిత నైపుణ్యాలకు క్రీడలే పునాది క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావం, సహనం వంటి ముఖ్యమైన జీవిత నైపుణ్యాలను నేర్పుతాయని పేర్కొన్న ఆయన, మంచి జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు క్రీడల్లో పాల్గొనాలని యువతను కోరారు.

## పరిగి పట్టణంలో డీసియం బోల్తా ...

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

**పరిగి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగిలో హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న డీసీఎం బోల్తా పడింది. ఇనుప సామాన్ ఓవర్ లోడ్‌తో వస్తున్న డీసీఎం అదుపుతప్పి బోల్తా పడడంతో ప్రక్కన నిలిచి వున్న నాలుగు బైకులు ఒక ఆటో ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలో పక్కనే ఆడుకుంటున్న ఓ చిన్నారి పై స్క్రాప్ పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే స్పందించి చిన్నారిని రక్షించి, ప్రథమ చికిత్స అందించారు. స్థానికుల అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది.అయితే మూలమలుపు వద్ద వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.